TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 178 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, మే 29, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు

- తీర్పులను కూడా వక్రీకరిస్తున్నారు
- తీర్పులను అమలు చేసేది లేదని బెదిరింపులు
- అవినీతి రహిత పాలన తట్టుకోలేకపోతున్న విపక్షాలు
- బెంగాల్,జార్ఖండ్ ప్రచారంలో ప్రధాని మోడీ



**కోల్‌కతా,మే28(పీపుల్స్ మోటివేషన్):**

తృణమూల్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదని, కోర్టు తీర్పులను ఖాతరు చేయడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పూర్, బారాసత్‌లో మంగళవారంనాడు సుడిగాలి ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. కోర్టుల తీర్పులను అమలు చేసేది లేదని టీఎంసీ చెబుతుండటంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమకు అనుకూలంగా తీర్పులు ఇవ్వని న్యాయమూర్తులపై గూండాలను సైతం ఉసిగొలుపుతారా? అని ప్రశ్నించారు. పశ్చిమబెంగాల్‌లో 2010 నుంచి వివిధ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఓబీసీ స్టాటస్‌ను కోల్‌కతా హైకోర్టు ఇటీవల తోసిపుచ్చింది. ఈ తీర్పును మమతా బెనర్జీ తప్పుపట్టారు. తీర్పు తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. కోర్టు తీర్పుపై బీజేపీ ప్రభావం కనిపిస్తోందని ▶ (మిగతా 2వ పేజీలో..)

## నరేంద్రమోడీకి ప్రజలతో సంబంధం లేదు

- కేవలం పరమాత్మతోనే ఆయనకు బంధం
- ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఎద్దేవా




**లక్నో,మే28(పీపుల్స్ మోటివేషన్):**

దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఆ పరమాత్మే తనను పంపారని ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని డియోరియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. 'మనలో ప్రతి ఒక్కరూ జీవసంబంధమైన వారు. కానీ నరేంద్ర మోడీ జీవసంబంధమైన వారు కాదు. సేవ చేయడానికి ఆయనను పరమాత్మ పంపారు. అయితే రైతులు, కార్మికులకు సేవ చేసేందుకు పరమాత్మ ప్రధాని నరేంద్ర మోడీని పంపలేదు. కానీ అంబానీ, అదానీలకు సాయం చేయడానికే పరమాత్మ ఆయనను పంపారు' అని ఆయన ఎద్దేవా చేశారు. నిజంగా పరమాత్మ మోడీని పంపి ఉంటే ఆయన పేదలు, రైతులకు సాయపడేవారని రాహుల్ చెప్పారు. బడా పారిశ్రామికవేత్తలు, సంపన్నుల సేవలో మోడీ తరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి ప్రజా సమస్యల్ని కాషాయనేతలు విస్మరిస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

## జూనియర్ ఎమోషనల్ ట్వీట్

**హైదరాబాద్,మే28(పీపుల్స్ మోటివేషన్):**



టీడీపీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌లో నటులు బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్, పురందేశ్వరి అంజలి ఘటించారు. తన సోదరుడు కల్యాణ్‌రామ్‌తో కలిసి ఎన్టీఆర్ ఘాట్‌కు వచ్చిన ఎన్టీఆర్.. నవరస నటసార్వభౌముడికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. తాతను స్మరించుకున్నారు. అంతకుముందు మీ పాదం మోపక తెలుగు ధరిత్రి చిన్నబోతోంది. మీ రూపు కానక తెలుగు గుండె తల్లడిల్లిపోతోంది. పెద్దమనసుతో ఈ ధరిత్రిని, ఈ గుండెని మరొక్కసారి తాకిపో తాతా.. అంటూ ఎన్టీఆర్ ఎమోషనల్ ట్వీట్ చేశారు.

## కేరళలో రెస్టారెంట్‌లో ఫుడ్ పాయిజనింగ్

- మహిళ ప్రాణం తీసిన "బిర్యానీ"..
- మరో 178 మందికి అస్వస్థత

**త్రిసూర్,మే28(పీపుల్స్ మోటివేషన్):**

కేరళలో బిర్యానీ ఓ మహిళ ప్రాణాలను తీసింది. వివారాల్లోకి వెళ్తే త్రిసూర్ జిల్లాలోని పెరింజనం ప్రాంతంలోని స్థానిక రెస్టారెంట్‌లోని బిర్యానీ తిన్న సుమారు 178 మందికి ఫుడ్ పాయిజనింగ్ అయింది. వీరిలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోయారు. కుటిలక్కడవ్‌కి చెందిన నుజైబా(56) బిర్యానీ తిన్న తర్వాత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆమెను స్థానికం ఉన్న ఆరోగ్య కేంద్రానికి అక్కడ నుంచి ఇరింజలకుడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఆమెను మెడికల్ కాలేజీకి తరలించారు. చికిత్స పొందుతూ నుసైబా మంగళవారం మరణించారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టంకి తరలించారు. మరణానికి కారణాలపై శాస్త్రీయ పరిశోధన జరగనుంది. ఫుడ్ పాయిజన్ ??అయిందన్న అనుమానంతో పోలీసులు,ఆరోగ్య శాఖ అధికారులు, ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు, పంచాయతీ అధికారులు, పోలీసులతో కలిసి రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ ఘటనపై పంచాయతీ అధికారులు స్పందించి రెస్టారెంట్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అపరిశుభ్రతతో హోటల్ నిర్వహిస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. ఈ విషయమై కయపమంగళం పోలీస్‌స్టేషన్, పెరింజనం పంచాయతీలో ఫిర్యాదు చేశారు. అదనంగా, ఫుడ్ పాయిజనింగ్ కారణంగా ఆసుపత్రిలో చేరిన వారిని కలుసుకుని సమాచారాన్ని సేకరించారు. రెస్టారెంట్‌లోని మయోనెస్, కేరళలో ప్రసిద్ధి చెందిన బిర్యానీలాంటి యెమెన్ వంటకం 'కుజి మండి' తినడం వల్లే మహిళ మరణించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల్లో ఎక్కువ మంది పెరింజనం, కైపమంగళానికి చెందినవారే. కేరళ ప్రభుత్వం 2023 జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసుల కారణంగా రాష్ట్రంలోని రెస్టారెంట్లలో గుడ్లతో తయారు చేసిన మయోనైజ్‌ను నిషేధించింది. కాసర్‌గోడ్‌కు చెందిన అంజు శ్రీపార్వతి అనే 20 ఏళ్ల యువతి రెస్టారెంట్‌లో మండి తిని మరణించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## అధికారి హత్యకేసులో డేరాబాబాకు ఊరట

- నిర్దోషిగా ప్రకటించిన హర్యానా కోర్టు

**చంఢగీఢ్,మే28(పీపుల్స్ మోటివేషన్):**

గుర్మీత్ రాం రహీం సింగ్ (డేరా బాబా)కు భారీ ఊరట లభించింది. ఓ మాజీ అధికారి హత్య కేసులో డేరాబాబాను నిర్దోషిగా హర్యానా కోర్టు మంగళవారం ప్రకటించింది. హర్యానాలోని సిర్సాలో ఉన్న డేరా సచ్చా సౌదా ఆశ్రమం మాజీ అధికారి రంజిత్ సింగ్ జులై 10, 2002న హత్యకు గురయ్యారు. ఈ హత్య కేసులో డేరా బాబాతోపాటు, మరో నలుగురిపై తానేసర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 2003లో ఈ హత్యకేసును విచారణ దర్యాప్తు చేయాలని చండీగఢ్ హైకోర్టు సిబిఐను ఆదేశించింది. విచారణ అనంతరం డేరాబాబాతోపాటు జస్బీర్ సింగ్, సబ్దిల్‌సింగ్, క్రిషన్‌లాల్, అవతార్‌సింగ్‌లకు సిబిఐ ప్రత్యేకకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ శిక్షను డేరాబాబా హైకోర్టులో సవాల్ చేశారు. ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రంజిత్‌సింగ్ హత్యకేసులో 21 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత డేరాబాబా నిర్దోషిగా తేలారు.

## తెలుగుజాతికి వెలుగునిచ్చిన నేత ఎన్టీఆర్

**పవన్ కళ్యాణ్ నివాళి**

**అమరావతి,మే28(పీపుల్స్ మోటివేషన్):**

సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ శైలి అజరామరమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొనియాడారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. 'తెలుగు నుడికారానికి, తెలుగు నేలకు, తెలుగు జాతికి మరింత సొబగులు అద్దినవారిలో మన ఎన్టీఆర్ ఒకరని తెలుగువారు గర్వంగా చెప్పుకోవచ్చు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి సందర్భంగా అంజలి ఘటిస్తున్నాను. ఎన్టీఆర్ తెచ్చిన సంస్కరణలు, రూ. 2కే కిలో బియ్యం చిరస్థాయిగా నిలిచిపోయాయి' అని పవన్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.



## ఎన్టీఆర్ దార్శనికత నేత : మోడీ



**న్యూఢిల్లీ,మే28(పీపుల్స్ మోటివేషన్) :**

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్మరించుకున్నారు. 'ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుణ్ణి స్మరించుకుంటున్నాం. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన.. ఎంతో దార్శనికత గల నాయకుడు. సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను ప్రజలు ఇప్పటికీ తలచుకుంటారు. ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం' అని మోదీ పేర్కొన్నారు.

## పాక్ పేరు చెబితేనే కాంగ్రెస్‌కు వణుకు

- ఆక్రమిత కాశ్మీర్‌పై మాట్లడడంలో వెనకంజ
- ఒడిషా ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్ షా

**భువనేశ్వర్,మే28(పీపుల్స్ మోటివేషన్):**

పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ మాట్లాడట్లేదని.. పాకిస్థాన్ అంటే ఆ పార్టీ భయపడుతోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సంచలన విమర్శలు చేశారు. ఒడిశాలోని జాజ్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌లో అణుబాంబు ఉందని చెబుతోంది. పీఓకే గురించి మాట్లాడొద్దని అంటోంది. నవీన్ బాబు (ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్), రాహుల్ బాబా (కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ) పీఓకే విషయంలో భయపడుతున్నారు. పీఓకే భారత్‌కి చెందింది దాన్ని మేం వెనక్కి తీసుకుంటాం' అని షా స్పష్టం చేశారు. లక్షలాది మంది ఒడిశా యువకులు పని వెతుక్కుంటూ ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని పేర్కొన్న హోంమంత్రి, డబల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటయ్యాక యువత వేరే చోట ఉద్యోగాల కోసం వెళ్లాల్సిన అవసరం లేకుండా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 147 మంది సభ్యుల అసెంబ్లీలో 75 సీట్లకు పైగా సాధించడం ద్వారా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని షా ధీమా వ్యక్తం చేశారు. జూన్ 4 తర్వాత ఒడిశా నవీన్ మాజీ సీఎం అవుతారని(ఔజీల॥ని ఖజీబినిజీతీ) షా ఎదురు దాడి చేశారు. రాష్ట్రంలోని 21 లోక్‌సభ స్థానాల్లో 17 స్థానాలను కాషాయ పార్టీ గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.'జూన్ 4న నవీన్ బాబు ముఖ్యమంత్రిగా ఉండరు. మాజీ సీఎం అవుతారు. ఒడిశాలో 17 లోక్‌సభ స్థానాలు, 75 అసెంబ్లీ నియోజకవర్గాలను బీజేపీ గెలుచుకోవడం ఖాయం' అని షా అన్నారు. తదుపరి ముఖ్యమంత్రి ఒడియాలో అనర్గళంగా మాట్లాడగలరని, రాష్ట్ర భాష, సంస్కృతీసంప్రదాయాలను అర్థం చేసుకునే వ్యక్తిని బీజేపీ ముఖ్యమంత్రిగా ప్రకటిస్తుందని తెలిపారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జి

- రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోండి
- సీఎం రేవంత్ రాజకీమయ పర్యటనలతో కాలం గడిపేస్తున్నారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,మే28(పీపుల్స్ మోటివేషన్):

ఆదిలాబాద్‌లో రైతన్నలపైన లాఠీచార్జిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రైతన్నలపైన దాడి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి కేటీఆర్ సూచించారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపైన ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలి. రైతన్నలపైన లాఠీచార్జ్ చేసిన అధికారులపైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వ దాడులు ఇలానే కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని కేటీఆర్ హెచ్చరించారు.

విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అన్న కేటీఆర్, ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయాలను ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తామన్న మార్పా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా

అందుకున్నదని, కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారు అయిందన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని కేటీఆర్ మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని కేటీఆర్ విమర్శించారు. ÷ూష్ట్ర ప్రభుత్వం రైతన్నలపై చేసిన లాఠీ చార్జ్ పట్ల వెంటనే క్షమాపణ చెప్పాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వ్యవసాయ వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఈ సందర్భంలో, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం పేరిట, ఢిల్లీ పర్యటన పేరిట రైతాంగాన్ని పట్టించుకోకపోవడం పైన కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యల పైన దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపైన వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతన్నల కష్టాలు తొలగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈరోజు రైతన్నలపైన లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారుల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని? రాష్ట్ర రైతన్నలకు అండగా ఉంటామని, అవసరమైతే పార్టీ తరఫున విస్తృతమైన నిరసనగా కార్యక్రమాలకు పిలుపునిస్తామని కేటీఆర్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

# పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో ఇసి సడలింపులు

**అభ్యంతరం వ్యక్తం చేసిన వైసిపి నేత పేర్ని నాని**

అమరావతి,మే28(పీపుల్స్ మోటివేషన్):

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో నిబంధనలను సడలిస్తూ సీఈవో ప్రత్యేక గైడ్‌లైన్స్ ఇవ్వడం పట్ల వైసీపీ నేత పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాలకు పోస్టల్ బ్యాలెట్ కవర్లు, 13ఏ, 13బీ నిబంధనలను పంపించారని తెలిపారు. గెజిటెడ్ అధికారి సంతకం పెట్టి స్టాంప్ వేయాలని.. స్టాంప్ లేకపోయినా, చేత్తో రాయకపోయినా సరే ఆమోదించబోమని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కొత్తగా అలా స్టాంప్ వేయకపోయినా.. చేత్తో రాయకపోయినా సరే ఆమోదించాలని అన్నారని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో నిబంధన ఏపీలోనే ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. ÷ళింద్ర ఎన్నికల సంఘంలో లేని సడలింపులు ఇక్కడే ఎందుకు ఇచ్చారని పేర్ని నాని ప్రశ్నించారు. ఈసీ నిబంధనల వల్ల ఓటు రహస్యత ఉండదని అభిప్రాయపడ్డారు. ఒక పార్టీ కోరగానే ఇలాంటి గైడ్‌లైన్స్ ఎలా ఇస్తారని నిలదీశారు. ఎక్కడా లేని సర్క్యులర్ ఇవ్వడం ఎంత వరకు సమంజసమని అడిగారు. ఈ నిబంధనలపై పునరాలోచించాలని కోరారు.

# కోర్టులంటే తృణమూల్‌కు లెక్కలేదు





(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు.

2010 తర్వాత మంజూరు చేసిన ఈబీసీ సర్టిఫికెట్లు చెల్లవంటూ కోల్‌కతా హైకోర్టు తీర్పు ఆమోదయోగ్యం కాదని టీఎంసీ ప్రకటించడం తనకు దిగ్భ్రాం÷-రతి కలిగించిందని ఎన్నికల ప్రచార సభలో మోదీ చెప్పారు. తమ మోసాలు, అబద్దాలు బహిర్గతం కావడం టీఎంసీకి ఇష్టం ఉండదని, న్యాయవ్యవస్థ పట్ల, రాజ్యాంగం పట్ల వారికి విశ్వాసం లేదా? అని ప్రశ్నించారు. తమ మోసాలు బయటపెట్టిన న్యాయమూర్తులపై కూడా గూండాలను ఉసిగొల్పుతారా అనేది తాను తెలుసుకోవాలను కుంటున్నానని అన్నారు. కేవలం తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకే రామకృష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సాధువులకు వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇటీవల కామెంట్లు చేశారని మోదీ తప్పుపట్టారు. పశ్చిమబెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేది లేదని మమత చెబుతున్నారని, అయితే సీఏఏ అమలును ఎవరూ ఆపలేరని, చట్టానికి ప్రజల నుంచి అసాధారణమైన మద్దతు ఉందని చెప్పారు. సీఏఏ అనేది ప్రజలకు పౌరసత్వం ఇచ్చే చట్టమే కానీ, ఊడలాక్కునే చట్టం కాదన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం సీఏఏపై టీఎంసీ తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ ప్రజలను భయపెడుతోందని వివరించారు. ఇకపోతే అవినీతిరహిత పాలన అందిస్తున్నందుకు ప్రతిపక్ష నేతలు తనపై కోపం పెంచుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దేశంలో మళ్లీ అవినీతి రాజ్యం తెచ్చేందుకు తనను ప్రధాని పదవి నుంచి దింపేయాలని కుట్రలు పన్నుతున్నట్లు మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం జార్ఖండ్‌లోని దుమ్కాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. 'జార్ఖండ్ లోని జేఎంఎం ప్రభుత్వం అనేక కుంభకోణాలు చేసి డబ్బు సమకూర్చుకుంటోంది. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీబహిరంగంగా నన్ను బెదిరిస్తున్నాయి. మోదీని తొలగించి మళ్లీ స్కాంలు చేయాలనుకుంటున్నారు. జేఎంఎం, కాంగ్రెస్‌లు జార్ఖండ్‌ను అన్ని విధాలుగా లూటీ చేస్తున్నాయి. ఇక్కడ చాలా అందమైన పర్వతాలు ఉన్నాయి. కానీ జార్ఖండ్‌లో బయటపడుతున్న నోట్ల పర్వతాల గురించే దేశం మాట్లాడుతోంది. జేఎంఎం, కాంగ్రెస్ వ్యక్తుల ఇళ్లల్లో నోట్లకట్టలు పట్టుబడుతున్నాయి. ఇంత డబ్బు మద్యం కుంభకోణం నుంచి, టెండర్ స్కాం నుంచి, మైనింగ్ స్కాం నుంచి వస్తోంది. ప్రతిపక్ష నేతలు సైనికుల భూమిని సైతం వదల్లేదు. భూములను లాక్కోవడానికి వారు తమ తల్లిదండ్రుల పేర్లను మార్చుకున్నారు. రాష్ట్రంలో పేదలు, గిరిజనుల భూములు కబ్జా అయ్యాయి. వీరి చెర నుంచి జార్ఖండ్‌కి విముక్తి లభించాలి'అని మోదీ వ్యాఖ్యానించారు. ముస్లిం రిజర్వేషన్ అంశంపై ప్రతిపక్షాలపై విరుచుకుపడిన మోదీ తాను జీవించి ఉన్నంత కాలం ఓబీసీల రిజర్వేషన్లను లాక్కోలేరని అన్నారు. 'ఇండియా కూటమి నేతలు ముస్లింలకు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇస్తారు. మోదీ జీవించి ఉన్నంత కాలం గిరిజనులు, దళితులు, వెనకబడిన తరగతుల రిజర్వేషన్లను లాక్కోలేరు. హిందూ, ముస్లిం అంశం తీసుకొచ్చి నాపై అనవసర ఆరోపణలు చేస్తున్నారు. కమలంపై ఎంత బురదజల్లితే అంత వికసిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. జూన్ 1న చివరి దశ లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి.

# సిఎం జగన్‌పై.. రాయిదాడి కేసు

- నిందితుడు సతీష్‌కు కండిషనల్ బెయిల్

విజయవాడ,మే28(పీపుల్స్ మోటివేషన్):

సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి మీద రాయిదాడి కేసులో నిందితుడు సతీష్ కు విజయవాడ కోర్టు బెయిల్ ఇచ్చింది. విజయవాడలోని 8వ అదనపు జిల్లా న్యాయస్థానంలో నిందితుడు సతీష్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తి కావడంతో తీర్పు వెలువరించారు. ప్రతి శని, ఆదివారాల్లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంతకం పెట్టాలని ఆదేశించింది. ప్రస్తుతం నిందితుడు సతీష్ నెల్లూరు జైల్లో ఉన్నారు. పేపర్ వర్క్ పూర్తి చేసిన తర్వాత ఆయనను విడుదల చేసే అవకాశం ఉంది. సతీష్ అసలు రాయి విసరలేదని పోలీసులు ఈ కేసులో అతన్ని ఇరికించారని సతీష్ తరపు లాయర్ వాదనలు వినిపించారు. అయితే సతీష్ కావాలనే ముఖ్యమంత్రి మీద దాడి చేశారంటూ ప్రభుత్వం తరుఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఇక ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి సతీష్ తరపు లాయర్ వాదనలతో ఏకీభవించి బెయిల్ మంజూరు చేశారు. బస్సు యాత్రలో భాగంగా విజయవాడ లోని డాబాకొట్ల సెంటర్ దగ్గర నిర్వహించిన రోడ్ షోలో సీఎం జగన్ పై రాయి దాడి జరిగింది. ఈ దాడిలో సీఎంకు స్వల్పగాయమైంది. ఈ ఘటనలో జగన్ మోహన్ రెడ్డి ఎడమ కంటిరెప్పపై భాగంలో గాయమైంది. భద్రతా సిబ్బంది వెంటనే అలర్ట్ కావడంతో పాటు వైద్యులు ఆయనకు బస్సులోనే ప్రాథమిక చికిత్స చేసేశారు. దీనిపై అజిత్ సింగ్ నగర్ పోలీసులు స్థానికుడు సతీష్ కుమార్‌అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. జగన్ పై రాయి దాడి కేసు రాజకీయంగానూ పెను సంచలనం అయింది. తగిలింది చిన్న గాయమే అయినా నేరుగా హత్యాయత్నం కేసు పెట్టడం.. ఆ హత్యాయత్నం వెనుక టీడీపీ నేతలు ఉన్నారని వైసీపీ నేతలు ఆరోపణలు చేయడంతో విషయం ముదిరి పాకాన పడింది. బొండా ఉమ అనుచరుడు అయిన ఓ టీడీపీ కార్యకర్తను పోలీసులు అదుపులోకి తీసుకుని నాలుగైదు రోజులు తమ వద్దే ఉంచుకుని వదిలి పెట్టారు. ఓ రోజు బొండా ఉమను అదుపులోకి తీసుకునేందుకు ఆయన కార్యాలయాన్ని చుట్టుముట్టారు. తర్వాత ఏం జరిగిందో కానీ.. పోలీసులు రాజకీయ ప్రమేయంపై పెద్దగా ఆరోపణలు చేయడం లేదు. నిజానికి ఈ రాయి దాడి కేసులో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క రాయి ఇద్దర్ని ఎలా గాయపరుస్తుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. అసలు రాయి దొరకకపోవడం మరో సంచలనంగా మారింది. గతంలో కోడి కత్తి కేసు తరహాలో ఈ రాయి దాడి కేసు నిందితు? కూడా జైల్లో మగ్గిపోతారేమోనని ఆయన కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. బెయిల్ రావడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# 400 సీట్లు కాదు.. 200 తెచ్చుకోండి చూద్దాం

- మోడీ ప్రకటనలపై ఖర్గే మండిపాటు

అమృత్‌సర్,మే28(పీపుల్స్ మోటివేషన్):

భారతీయ జనతా పార్టీ 'అబ్ కీ బార్ 400 పార్' నినాదంతో ఈసారి ఎన్నికల్లో దిగడం, ఇంతవరకూ జరిగిన ఆరు విడతల ఎన్నికలో దాదాపు లక్ష్యానికి చేరుకున్నామని క్లెయిమ్ చేసుకోవడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారంనాడు స్పందించారు. 400 సీట్ల క్లెయిమ్ 'బక్వాస్' అని కొట్టిపారేశారు. ఆ పార్టీకి 200 సీట్లు కూడా దాటవని చెప్పారు. అమృత్‌సర్‌లో మంగళవారంనాడు జరిగిన మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ, గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో బీజేపీ సీట్లు తగ్గుతాయని, కాంగ్రెస్, 'ఇండియా' కూటమి లబ్ధి పొందుతుందని చెప్పారు. అలాంటప్పుడు 400 సీట్లకు పైగా గెలుచుకుంటామని ఏ ఆధారంతో వాళ్లు (బీజేపీ) చెబుతున్నారని ప్రశ్నించారు. 'మీరు (సీట్లు) తగ్గుతూ మేము పెరుగుతున్నాం. 400 సీట్లు మాట మరిచిపోండి. అదంతా నాన్సెన్స్. మీరు కనీసం ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయలేరు. మీకు 200 సీట్లకు మించి రావు' అని ఖర్గే స్పష్టం చేశారు.

# భారత రాజకీయాలను మలుపుతిప్పిననేత

- ఎన్టీఆర్‌కు నివాళి అర్పించిన ఆలపాటి రాజా

అమరావతి,మే28(పీపుల్స్ మోటివేషన్):

ఎన్టీఆర్ జయంతిని ఆయన కుటుంబంతో పాటు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాయి. టీడీపీ నాయకులంతా జయంతి వేడుకల్లో పాల్గొంటున్నారు. ఎన్టీఆర్‌కు నివాళి అర్పించిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడింది ఎన్టీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కళారంగం నుంచి రాజకీయ రంగంలోకి ప్రవేశించడమే తెలుగు ప్రజలకు చేసుకున్న అదృష్టమన్నారు. భారతదేశ రాజకీయాల్ని ఒక మలుపు తిప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆలపాటి రాజా కొనియాడారు. దేశ వ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలన్నిటినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ మాత్రమేనన్నారు. రాజకీయాలు ఎన్టీఆర్ ముందు తర్వాత అనేది తెలుసుకోవాల్సిన విషయమని అన్నారు. సామాన్యులకు రాజకీయ రంగ ప్రవేశం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. రాష్ట్రాల హక్కుల్ని కాపాడే విషయంలో దేశ ప్రధాని ఇందిరా గాంధీని నిలదీసిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. ఎన్టీఆర్ గురించి ఎంత మాట్లాడిన తక్కువేనని ఆలపాటి రాజా పేర్కొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితం

- నివాళి సందర్భంగా చిరంజీవి పోస్ట్

హైదరాబాద్,మే28(పీపుల్స్ మోటివేషన్):

లెజెండ్ నందమూరి తారక రామారావుకు అత్యున్నత పురస్కారం రావాలని మెగాస్టార్ చిరంజీవి ఆకాంక్షించారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్‌ను స్మరించుకున్నారు చిరంజీవి. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ముఖ్యంగా ఎన్టీఆర్‌ను 'భారతరత్న' పురస్కారంతో గౌరవించాలని మరోమారు చిరంజీవి ఈ ట్వీట్‌లో పేర్కొనడం విశేషం. ఎందుకంటే, ఇంతకుముందు పలుమార్లు కూడా ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. తనకు పద్మవిభూషణ్ వచ్చిన సందర్భంలోనూ ఎన్టీఆర్ పేరు ప్రస్తావించి, ఆయనకు 'భారతరత్న'తో గౌరవించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 'కొందరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం. భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావుగారిని ఈ రోజు గుర్తుచేసుకుంటూ, వారు ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నాను. తెలుగు వారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్పక మన్నిస్తుందని ఆశిస్తున్నాను..' అంటూ చిరంజీవి పేర్కొన్నారు. చిరంజీవి చేసిన ఈ పోస్ట్‌కు నెటిజన్లు కూడా రియాక్ట్ అవుతున్నారు. చిరంజీవిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. చిరంజీవ అనే కాదు కానీ.. ఎప్పటి నుండో ఈ కోరిక తెలుగు తమ్ముళ్లకు మిగిలిపోయింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । మే । 29 । 2024
జనరల్ న్యూస్
03

# అల్లర్లు సృష్టించినా, హింసకు ప్రేరేపించినా చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవు









- **అల్లర్లు చేస్తే ఎటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనే దాని మీద కళ్ళకి కట్టినట్టు మాక్ డ్రిల్ ద్వారా చూపించాం**
- **జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన**

**కర్నూలు, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

కౌంటింగ్ రోజున, కౌంటింగ్ ఫలితాల అనంతరం ఎవరైనా అల్లర్లు సృష్టించినా, హింసకు ప్రేరేపించినా చట్ట పరంగా తీసుకోవాల్సిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన హెచ్చరించారు. మంగళవారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీ వద్ద కౌంటింగ్ రోజున, కౌంటింగ్ ఫలితాల అనంతరం ఎవరైనా అల్లర్లు సృష్టించినా, హింసకు ప్రేరేపించినా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు బలగాలు తీసుకునే చర్యలపై మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓట్ల లెక్కింపు అనంతరం ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక చర్యలు చోటు చేసుకున్న ఎటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనే దాని మీద కళ్ళకి కట్టినట్టు మాక్ డ్రిల్ ద్వారా చూపించడం జరిగిందని, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ధన, మాన, ప్రాణ నష్టం వాటిల్లకుండా చేపట్టే చర్యలను పోలీస్ లు మాక్‌డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారని కలెక్టర్ పేర్కొన్నారు. అల్లరి మూకలు ఘర్షణలకు దిగితే చర్యలు ఏ స్థాయిలో ఉంటాయో తెలిపేందుకే వాస్తవాన్ని తలపించే విధంగా పోలీసులతో మాక్ డ్రిల్ నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జూన్ 4 వ తేది ఓట్ల లెక్కింపు నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎదుర్కోనే చర్యల పై అవగాహన కల్పించేందుకు కర్నూలు కౌంటింగ్ కేంద్రమైన రాయలసీమ యూనివర్సిటి వద్ద మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు రోజు హింసాత్మక ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లలో భాగంగా తీసుకునే చర్యల పై ప్రజలకు మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించామన్నారు. చట్టవిరుద్ధంగా ఎవరైనా అల్లర్లు సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. తొలుత పోలీసులు అల్లరి మూకల కల్పిత పాత్రలలో వేషం వేసి పోలీస్ ల మీద రాళ్లు విసిరినట్లు వేశారు. పోలీసులు మైక్ ద్వారా మీరు గుంపులు గుంపులుగా ఉన్నారని తక్షణమే చెదిరిపోవలని లేని పక్షంలో మీ పై భాష్పవాయువు ప్రయోగించాల్సి ఉంటుందని అల్లరి మూకలకి చెప్పినప్పటికీ అల్లరి మూకలు చెదిరిపోకుండా మరింత ఎక్కువగా రాళ్లు విసరడంతో ఆందోళనకారుల పై పోలీసుల లాఠీ చార్జ్, తుపాకిలతో పైరింగ్ , వజ్రా వాహనం తో ఫైరింగ్, భాష్పవాయువు ప్రయోగం చేశారు. అల్లరి చేసే అల్లరి మూకలను ఏ విధంగా సంఘటనా స్థలం నుంచి తరిమికొట్టాలో, విధ్వంసానికి ప్రయత్నించే వారిని అణచివేసి, పరిస్థితులను ఏ విధంగా అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎలా నడుచుకోవాలో, గాయపడిన వారికి చికిత్స అందించడం, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం వంటి సన్నివేశాలు కళ్ళకు కట్టినట్టు మాక్ డ్రిల్ ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు నాగరాజు, నాగబాబు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్పీ భావన, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా మంటల్లో గుబేళ్లవుతున్న బ్రతుకులు





- **పుట్టగొడుగుల్లా-పూటకోవీధిలో వెలుస్తున్న గుడుంబా స్థావరాలు**
- **పచ్చని పేదింటి సంసారాల్లో పామువిషంలా గుడుంబా చిచ్చు**
- **అగమవుతున్న దళిత- గిరిజన నిరుపేద కుటుంబాలు**
- **ఊళ్లను గుల్లచేస్తూ, వైకుంఠదామానికి చేరుతున్న చిరుపాణాలు**
- **ఇంటి పెద్దదిక్కు కళ్ళముందే కనుమరుగవడంతో కన్నీరుమున్నీరవుతున్న చిన్నారిబిడ్డలు**

**ప్యాపిలి, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలం ప్రజలు రోజువారీ పనులు, వ్యవసాయ కూలీపనులు చేసుకుంటూ రెక్కాడితేగాని ఇంట్లో డొక్కాడని పరిస్థితులు ఆ గ్రామలాలోని నిరుపేద ప్రజల దుస్థితి. అలాంటి గ్రామలలోని ప్రజలు సాయంత్రానికి గుప్పుమంటున్న గుడుంబాకు బానిసై అటు జేబులకు "చిల్లు" ఇటు ఆరోగ్యం "నిల్లు" అనేలా చేసుకుంటున్నారు. "ఎక్సైజ్" అధికారుల నామమాత్రపు ధోరణితో సారా సరఫరా మరియు తయారీ మళ్లీ గ్రామలలో ఊపందు కుంటోందన్న ఆరోపణలు ఈరోజుకీ బలంగా వెల్లు వెత్తుతున్నాయి. ఇష్టానుసారంగా అమ్ముతున్న కల్తీసారాతో కొందరు ఆస్పత్రుల పాలవుతుంటే, ఇంకొందరు ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. "ఎక్సైజ్శాఖ" అధికారులకు విన్నవిస్తున్నా, గుడంబా తయారీ దారులపై దాడులు జరుపుతున్నా గ్రామాల లో గుడుంబా అమ్మకాలు ఆగడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా, యుక్త వయసులోనే యువత గుండెలు పిండవుతున్నా గుడుంబా స్థావరాలపై నిఘా కొరవడటంతో గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద బ్రతుకులు గంట గంటకు చంద్రమవుతుండే గుడుంబా రవాణా చేసినా, అమ్మకాలు చేపట్టినా చట్టపరంగా – చర్యలు తీసుకుంటామని సంబంధిత "ఎక్సైజ్ శాఖ" అధికారులు జారీ చేసినా హెచ్చరి కలను బేకాతురుచేస్తూగుడుంబా తయారీదారులు, అమ్మకందారులు పెడచెవిన పెడుతున్నారు. దానికితోడు అత్యాశతో గుడుంబా తయారీలో అంతుచిక్కని స్పిరిట్స్ ద్రావణాలను, ప్రమాదకర ఘాటు పదార్థాలను కలపడం తో ప్రజల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా ప్రాణప్రాయస్థితిలోకి నెట్టి వేస్తున్నారు. గుడుంబాతో ఓ పక్కన ప్రజల ప్రాణాలు గాల్లో కలిసపోతుంటే మరోపక్క చిన్నవయస్సులోనే నాటుసారాకు బానిసై అనేకమంది యువకులు వారి జీవితాలకు వారే చితి పేర్చుకునే పరిస్థితి. ఇంకొందరు యువత సైతం మద్యం మత్తులో పెడదారి బడుతుండటం, చాలామంది అడబిడ్డలు, మహిళలు చిన్నవయసులోనే ఒంటరి మహిళలుగా, వితంతువులుగా మారిన తీరు గ్రామంలో ప్రతిమూలా ప్రతిబింబిస్తుంది.పొద్దుకూగితే చాలు త్రాగుతూ, ఊగుతూ, రోడ్లమీద ఉవ్విల్లుగుతున్న ఈ అరాచక పరిస్థితులపై ఇకనైనా సంబధిత ఎక్సైజ్ ఉన్నతాధికారులు దృష్టిసారించి ప్యాపిలి మండలం పరిధిలో నెలకొన్న ఎక్సైజ్ సిబ్బంది కొరతను అధిగమించి గ్రామాల్లో మూడు పువ్వులు,ఆరు కాయాలన్న చందంగా మారిన గుడుంబా మహమ్మారిని, ఇష్టానుసారంగా వెలిసిన పర్మిషన్ లేని బెల్టుషాపులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని గ్రామాల్లోని మహిళలు, అడబిడ్డలు కోరుకుంటున్నారు.

## దేవనకొండ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ హెూంగార్డు శ్రీనివాసులు మృతి

**దేవనకొండ, మే 28 (పీపుల్స్ మోటివేషన్) :**

దేవనకొండ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నట్లు హెూంగార్డు శ్రీనివాసులు ఈరోజు ఉదయం గుండెపోటుతో మృతి చెందినాడు. ఆయన చాలా మృదుస్వభావిగా డ్యూటీ నిర్వహిస్తూ ప్రజల యొక్క సమస్యలను తీరుస్తూ ఆయన హెూంగార్డు శ్రీనివాసులు అంటే చిన్నపిల్లల కాట్నుంచి పెద్దవారికి కూడ అందరికీ తెలిసిన వ్యక్తిగా సానుభూతి గల వ్యక్తి ఆయన డ్యూటీ ఏమో ఆయన డ్యూటీ చేసుకుంటూ ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవనకొండ ప్రజలకు సేవ చేస్తూ ఆయన డ్యూటీలో ఉండగానే ఇలా మరణించడం దేవనకొండ ప్రజలకు తీరని దుఃఖం కాబట్టి ఆయన మృతికి దేవనకొండ మండల ప్రజలందరూ సానుభూతి తెలియజేసుకుంటున్నారు.ఆయనకు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాము.

## భయపెడుతున్న 'పార్సిల్ స్కామ్'.. కోట్ల రూపాయల స్వాహా.. చిక్కారో అంతే సంగతులు



**ప్యాపిలి, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

దేశంలో సైబర్ నేరాలు, ఆన్ లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కొత్త కొత్త పద్ధతులతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారు. ప్రజలను నమ్మించి, కొన్ని సందర్భాల్లో బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు.ఇప్పుడు కొత్తగా పార్సిల్ స్కామ్ అనేది వెలుగులోకి వచ్చింది.దీని బారిన పడి అనేక మంది కోట్లరూపాయలుపొగొట్టుకున్నారు.ఈ పార్సిల్ స్కామ్ బాధితులు అంతకంతకూ పెరిగిపోవడంతో ప్రభుత్వ రంగంలోకి దిగింది. ఎవరి నుంచి అయినా ఇటువంటి కాల్స్ వస్తే సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కోరింది. పార్సిల్ స్కామ్ అంటే ఏమిటి? దాని పేరు చెప్పి ప్రజలను ఎలా బెదిరించి డబ్బులు వసూలు చేస్తారో తెలుసుకుందాం.పార్సిల్ స్కామ్ అంటే..స్కామ్‌లో భాగంగా మోసగాళ్లు ఒక నంబర్ నుంచి బాధితుడికి కాల్ చేస్తారు. లేదా వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ద్వారా సంప్రదిస్తారు. తాము వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు చెందిన అధికారులని చెబుతారు. బాధితుడి పేరు మీద ఒక పార్సిల్ వచ్చిందని, దానిలో డ్రగ్స్, నకిలీ పాస్‌పోర్ట్‌లు, ఇతర నిషిద్ధ వస్తువులు ఉన్నాయని భయపెడతారు. వాటితో తనకు సంబంధం లేదని బాధితుడి తెలిపినా వినరు. ఒక్కోసారి బాధితుడి బంధువు తమ కస్టడీలో ఉన్నాడని భయాందోళనకు గురిచేస్తారు. పోలీసు స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాల మాదిరిగా కనిపించేలా సెట్టింగ్ వేసి, వాటిలో ఉండి వీడియో కాల్స్ చేస్తారు. వాటిని చూసిన తర్వాత అదంతా నిజమేనని బాధితుడు నమ్మే అవకాశం ఉంటుంది.

**డబ్బుల డిమాండ్..**

బాధితుడి భయపడిన తర్వాత డబ్బులు డిమాండ్ చేస్తారు. ఆ కేసును వదిలేయాలంటే డబ్బులు ఇవ్వాలని అడుగుతారు. లేకపోతే భారీగా శిక్షలు పడతాయని, జైలుకు వెళ్లాల్సి ఉంటుందని బెదిరిస్తారు. ఇంటర్నేషనల్ ఫండ్ ట్రాన్స్ ఫర్, బంగారం, క్రిప్టోకరెన్సీ, ఏటీఎం తదితర విధానాలలో డబ్బులు వేయాలని కోరారు. ఈ విధానంలో కొందరు బాధితులు డిజిటల్ అరెస్ట్ కి కూడా గురవుతారు. అంటే చెల్లింపులు చేసే వరకూ బాధితుడు వీడియో కాల్‌లో స్కామర్లతో ఉండాలి.

**ప్రభుత్వం చర్యలు..**

పార్సిల్ స్కామ్ లు ఎక్కువైన నేపథ్యంలో దేశం వెలుపల నుంచి వచ్చే స్పూఫ్ కాల్‌లను నిరోధించడానికి ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (%×4జ%), డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం (%ణశీ%) దళాలు కలిశాయి. మోసగాళ్లు తాము నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్ సీబీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), చట్టాలను అమలు చేసే ఇతర ఏజెన్సీల అధికారులను నమ్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో %×4జ% అధికారిక లోగోలను దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి మైక్రోసాఫ్ట్ సహాయాన్ని ప్రభుత్వం కోరింది. పార్సిల్ స్కామ్ విషయంలో పౌరులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం కోరింది. ఇలా కాల్స్, వాట్సాప్ మెసేజ్ లు, యూఆర్ ఎల్ లను గుర్తిస్తే సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కోరింది.

**జాగ్రత్తలు తీసుకోండి..**

స్కామ్ ల బారిన పడకుండా పౌరులు అప్రమత్తంగా ఉండాలని హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎమ్‌హెచ్‌ఏ) ప్రకటన జారీ చేసింది. ఇందుకోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. మనకు వచ్చిన కాల్స్ ను ధ్రువీకరించుకోవాలి. అనవసరంగా కంగారు పడకూడదు. డబ్బులు డిమాండ్ చేసినా, మీ వ్యక్తి గత వివరాలు అడిగినా చెప్పకూడదు. అనుమానాస్పద కాల్స్, వాట్సాప్ మెసేజ్‌లు వస్తే వెంటనే సైబర్‌క్రైమ్ వెబ్‌సైట్ కు నివేదించండి. వెంటనే అధికారులు ఆ మోసపూరిత కార్యకలాపాలను ట్రాక్ చేస్తారు. వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం మానుకోండి. ఫోన్‌లో వ్యక్తిగత, ఆర్థిక వివరాలు ఎవ్వరికీ చెప్పకూడదు. అనేక రూపాలలో కొత్తగా స్కామ్‌లు జరుగుతున్నాయి. అప్రమత్తంగా ఉన్నంత వరకూ ఎలాంటి నష్టం జరగదు. ఒకవేళ అలాంటి కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## అంగరంగ వైభవంగా రెండు రోజూ కొనసాగిన పూజా కార్యక్రమాలు

- లక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వాసాపుర వెంకటేశ్వరస్వామిల వారికి విశేష పూజలు? వేల సంఖ్యలో పాల్గొన్న భక్తులు...
- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం, అల్పాహార ఏర్పాటు



**రుద్రవరం, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లాలోని రుద్రవరం మండల పరిధిలోని కొండమాయపల్లె గ్రామ పంచాయతీ, వెలగల పల్లె గ్రామ పొలిమేరలో వెలిసిన శ్రీ లక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి దేవస్థానం, మహా త్రిపుర సుందరీ సమేత మానస లింగేశ్వరస్వామి దేవస్థానములు ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు రెండో రోజూ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వెల్లాల పుల్లయ్య, వారణిసి గోపీ శర్మ మరియు శివస్వామిలు, అధ్యక్షులు సింగతల మధుసూదన రెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్.వి రంగనాయకులు, కోశాధికారి ఇ కె వి నరసింహులు, అన్నదాత ఎం ఓబులయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 6గంటలకు మంగళధ్వని, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, యజమాన సంకల్పము, ఉదయము 7గంటలకు స్వామి వారికి పంచామృత అభిషేకం, నీరాజనం, ఉదయము 9 గంటలకు మహాశాంతి హోమము, పూర్ణాహుతి, ఉదయము 10 గంటలకు స్వామి వారికి విశేషార్చన, ఉదయం 11 గంటలకు తీర్థ ప్రసాద వినియోగం, నీరాజనం మధ్యాహ్నము 12 గంటలకు శ్రీమాన్ డాక్టర్ దీవిహయగ్రీవాచార్యుల వారిచే మధ్యాహ్నము ఒంటి గంటకు శ్రీవేంకటేశ్వర వైభవం - ప్రవచన కార్యక్రమం చేపట్టారు. అలాగే బాల భవన్ నంద్యాల నాట్య గురువులు శ్రీ నరసింహులు గారి శిష్య బృందం చే శాస్త్రీయ నృత్య ప్రదర్శన మరియు కోలాట కార్యక్రమాలు చేపట్టారు. శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక శాంతి కళ్యాణము, నీరాజనం, యజమానులకు ఆశీర్వచనము - తీర్థప్రసాద గోష్ఠి శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఉదయం, మధ్యాహ్నం అల్పాహారం, భోజన సౌకర్యాలు కల్పించినట్లు అన్నారు. భక్తులు, గ్రామస్థుల సహకారంతో వార్షి కోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆటో డ్రైవర్ వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**పత్తికొండ, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ పట్టణంలోని రాజీవ్ నగర్ లో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ వెంకటేష్ పెంచికలపాడు వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న ఏఐటియుసి సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు బాధిత వెంకటేష్ కుటుంబానికి మంగళవారం రూ.20,500 నగదు, బియ్యం ప్యాకెట్లు అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎన్ కృష్ణయ్య మాట్లాడుతూ... ఏఐటియుసి శ్రామికుల సమస్యల పోరాటానికై ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి తాలూకా కార్యదర్శి రంగన్న, తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య, డిప్యూటీ కార్యదర్శి గుండు భాష, ఆటో యూనియన్ కార్యదర్శి హొసూరు రమేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు అక్రమ భాష, ఏటియుసి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఆటో యూనియన్ సభ్యులు అనిల్, వీరేష్ ,ధర్మ, మాలిక్, రాజు, రామంజి, మలిగేలి రమేష్, గుడు భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ కబంధహస్తాలలో విద్యాశాఖ





- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు : ఏఐఎస్ఎఫ్

**డోన్, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణంలో ప్రభుత్వ అనుమతులు పాఠశాల గదులు లేకుండా అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న భాష్యం స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూర్య ప్రతాప్ మంగళవారం డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ. ఎన్నికల కోడ్ సాకుతో విద్యాశాఖ అధికారులు ప్రవేట్ పాఠశాలలపై పర్యవేక్షణ శూన్యంగా ఉందని దీన్ని ఆసరాగా తీసుకుని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తున్నాయి అని భాష్యం స్కూల్ ప్రభుత్వం నుంచి అనుమతులు రాకముందే, పాఠశాల నిర్మాణం పూర్తి కాకముందే కొత్త బస్టాండ్ నందు ఒక షాపులో ఏర్పాటు చేసుకుని కలర్ కలర్ కరపత్రాలతో ఆరువోలను పెట్టుకొని మాయమాటలు చెప్పి ముందస్తు అడ్మిషన్స్ నిర్వహించుకుంటూ పుస్తకాలు , యూనిఫామ్ పేరుతో వేళల్లో దోచుకుంటున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణ శ్రీ చైతన్య , శ్రీ సుధా ,ఇతర ప్రైవేట్ విద్యాసంస్థలు వారి షాపులు ఏర్పాటు చేసుకుని యూనిఫాంలు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నప్పటికీ, ప్రభుత్వ అధికారులు వారి విధులను గాలికి వదిలేసి చోద్యం చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. కావున విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ముందస్తు అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కార్యవర్గ సభ్యులు మనోజ్, శశిధర్ రెడ్డి, ధర్మ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్దిలేటి అమ్మవారి హుండీ ఆదాయం రూ.59.57 లక్షలు





**బేతంచెర్ల, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవక్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి అమ్మవారి హుండీ లెక్కింపు దేవస్థాన కార్యనిర్వాహక అధికారి ఎం. రామాంజనేయులు,చైర్మన్ బి.సీత రామచంద్రుడు , దేవదాయ శాఖ అధికారి టి. చక్ర భారత్ ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ లెక్కింపు 63 రోజులకు గాను శ్రీ స్వామివారి హుండీ ఆదాయం రూ.51,32,463 ,అమ్మవారి హుండీ ఆదాయం రూ.8,24,537 లక్షలు వచ్చినట్లు తెలిపారు. మొత్తం ఆదాయం రూ. 59,57,000 నగదు, 72 గ్రాముల బంగారం, 3 కేజీల 900 గ్రాముల వెండి వచ్చినట్లు వారు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు బి.కృష్ణారెడ్డి, ఆర్ రామచంద్రుడు, ఎం. సుశీల తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్





**బేతంచెర్ల, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచెర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, మరియు పోలూరు వారి కార్యాలయం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య మాట్లాడుతూ కృష్ణాజిల్లా నిమ్మకూరు అనే చిన్న గ్రామంలో 1923 మే 28న నందమూరి తారకరామారావు జన్మించారు. తెలుగు సినీ పరిశ్రమలో రారాజుగా వెలుగొందుతున్న సమయంలోనే తెలుగు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు ప్రతి పేదవాడికి, కూడు,గూడు, గుడ్డ అందించాలని అనే నినాదంతో 1982 మార్చ్ 29 న టిడిపి పార్టీని స్థాపించారు.పార్టీని స్థాపించిన 9 నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన గొప్ప వ్యక్తిగా అని అన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలను పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడం జరిగిందని పేదవాడు కడుపునిండా అన్నం తినాలని ఉద్దేశంతో రూ. 2 కిలో బియ్యం పథకాన్ని తెచ్చారని అన్నారు. ఎన్టీఆర్ తాను ఎంచుకున్న ప్రతి రంగంలోనూ రాణిస్తూ ప్రతి తెలుగు వాడి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప మహనీయుడు అన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు షెక్షవాలి చౌదరి,ఉన్నాం చంద్రశేఖర్,మురళి కృష్ణ, సయ్యద్ భాష,తిరుమలేష్ చౌదరి,కిషోర్ చౌదరి,మేకల నాగరాజు,రూబెన్, నంద్యాల మధు,రాంగోపాల్, గూటం శివ, మంచినీళ్ల సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల స్కాం బయటికి వచ్చింది..

- కాబట్టే ఫోన్ ట్యాపింగ్ లీక్ ఇచ్చారు
- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్

**కోరుట్ల,మే28(పీపుల్స్ మోటివేషన్):**

వడ్ల స్కాం బయటికి వచ్చింది కాబట్టే ఫోన్ ట్యాపింగ్ లీక్ ఇచ్చారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. గత అరునెలల నుండి లీకులు,స్కాం ల మీదనే ప్రభుత్వం నడుస్తుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు లిక్కర్ స్కాం బయటికి వచ్చిందన్నారు. వడ్ల స్కాం బయటికి వచ్చింది కావుననే ఫోన్ ట్యాపింగ్ లీక్ ఇచ్చారన్నారు. లీకేజ్ లతో తెలంగాణ ప్రజల దృష్టిని మరల్చుతున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ లో నిజానిజాలు మొత్తం బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కాంగ్రెస్ గా మారిందని కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి తెలంగాణ లో గుడుంబాని మళ్ళీ తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ లో నిజాలు తేలితే కేసులు పెట్టి జైలుకు పంపాలన్నారు.పండించిన వరిపంటకు ఇస్తానన్న 500 బోనస్ ఇవ్వడం లేదన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయరాదన్న ప్రభుత్వమే రిపేర్ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ లు, ట్యాంకర్ లలో నీరు కొనుక్కునే పరిస్థితి వస్తుందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ కి మూడవస్థానం వచ్చిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల ఓడిపోయానని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఐదుసార్లు పోటీచేసిన గెలవని వ్యక్తి జువ్వాడి నర్సింగరావు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎలక్షన్ రాజా నర్సింగరావు ఇప్పుడు కలెక్షన్ రాజాగా మారాడన్నారు. అరెస్టు అయిన వారితో ఫోన్ ట్యాపింగ్ నలుగురి పేర్లు చెప్పించారన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

బుధవారం । మే । 29 । 2024


# విత్తనం కొనుగోలుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు

- రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లు రసీదు తీసుకోవాలి
- బ్యాగులపై కాలం ముగిసే తేదీలను రైతు తప్పనిసరిగా చూసుకోవాలి
- మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి

**పెబ్బేరు, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**



పెబ్బేరు మండల పరిధిలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో వానకాలం విత్తనం కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ ఆధికారులు, జనుంపల్లి, వై శాఖాపూర్, పాతపల్లి, పెబ్బేరు,రంగాపురం గ్రామాలలో వారు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి తెలియజేస్తూ ముఖ్యంగా రైతు సోదరులు విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లు రసీదు తీసుకోవాలి దానిమీద విత్తనం రకం, లాట్ నెంబరు, విత్తనాలకు బ్యాచ్ నెంబర్, తయారైన తేదీ, కాలం ముగిసే తేదీలను రైతులు తప్పనిసరిగా చూసి కొనుక్కోవాలని సూచించడం జరిగింది. అదేవిధంగా గ్రామస్థాయిలో తక్కువ ధరలకు విత్తనం వస్తాయని లూజు విత్తనాలు ఎట్టి పరిస్థితులో కొనుక్కొని మోసపోకూడదని సూచించారు. అదే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్సులు పొందిన డీలర్ల వద్ద లేదా వ్యవసాయ సహకార సంఘాల వద్ద విత్తనాలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా పక్క జిల్లా నుంచి ఇతర రాష్ట్రాల నుంచి విత్తనాలు అమ్మిన వారు కనిపిస్తే వ్యవసాయ శాఖ వారికి తెలియజేయలన్నారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మంచి నాణ్యతప్రమాణమై మేలైన రకమైన విత్తనాలను వేసుకొని అధిక దిగుబడి పొందాలని లేదా విత్తనాలు సలహా సూచనలను కొరకై వ్యవసాయ శాఖ వారిని సంప్రదించవచ్చని తెలియజేశారు. అదేవిధంగా పచ్చిరొట్ట ఎరువు అయినటువంటి జీలుగు విత్తనాలు వచ్చాయి. ఇట్టి విత్తనాలను పొలంలో వేసి పూత దశలో కలియ దున్నడం వల్ల భూసారం పెరగడమే కాకుండా నెలకు కావలసిన సూక్ష్మ పోషకాలు అందుతాయని వ్యవసాయ అధికారి చంద్రమౌళి తెలిపారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్రమౌళి, ఏఈఓ నరేష్, గ్రామ రైతులు బీచుపల్లి, శాంతన్న , బాలస్వామి బాలల,ధనుంజయుడు, అల్లెన్న, మనోహర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్

- రాయలసీమకు తాగు, సాగునీరు అందించింది ఎన్టీఆర్ యే
- నేటితరం రాజకీయ నాయకులు ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకోవాలి
- అభివృద్ధి, సంక్షేమంకు ఎన్టీఆర్ సమానంగా పెద్దపీట వేశారు
- నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి

**నంద్యాల, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు యుగపురుషుడని, నేటితరం రాజకీయ నాయకులు ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకోవాలని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్. శబరి ఎన్నికల కార్యాలయంలో దివంగత ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకులు ఎన్ఎండీ ఖుద్దూస్ తదితరులతో పాటు పూలమాల వేసి డాక్టర్. బైరెడ్డి శబరి ఘనంగా నివాళ్లు అర్పించి మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీనటుడుగా ప్రేక్షకులను ఆనందింపజేసి, రాజకీయ నాయకులుగా ఆదర్శ పాలన అందించారని ఆమె కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి రాజకీయాలలో కొత్త ఒరవడికి సృష్టించాడని, అభాగ్యులకు కూడు, గూడు, నీడ కల్పించారని, జనతా వస్త్రాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు పేదలకు అందించారని, పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమానవాటా కల్పించి చట్టం చేసిన మహానుభావులు నందమూరి తారక రామారావు అని బైరెడ్డి శబరి కొనియాడారు. కరువు రాయలసీమ కన్నీళ్లు తుడిసేందుకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యూలేటర్, ఎస్సార్ఎంసి, ఎస్సార్బీసీ, తెలుగుగంగా తదితర సాగునీటి ప్రాజెక్టులు చేపట్టిన ఎన్టీఆర్ రాయలసీమ పక్షపతిగా నిలిచారని శబరి వివరించారు. రాజకీయాల్లో అన్ని వర్గాలకు సమాన అవకాశం కల్పించి ఎంతోమంది కొత్త తరం నేతలను అందించారని, రాయలసీమ ఉద్యమం నేత మా తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి ఎన్టీఆర్ అంటే ఎంతో అభిమానం అని, ఎన్టీఆర్ మానవతావాది అని మా నాన్న మాకు కథల రూపంలో ఎప్పుడు చెప్పేవారని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారికీ ఎన్టీఆర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చారని శబరి కొనియాడారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు నరహరి విశ్వనాధ్ రెడ్డి, మామిడి నాగరాజు, శ్రీలక్ష్మి, మిద్దె ఉసెని, %ణతీ%. రామిరెడ్డి, సీనియర్ లాయర్ ఎం నాగేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, శిల్పా జ్యోతి, గోపాల్ యాదవ్, పాణ్యం శ్రీనివాస్ యాదవ్, కొణిదెడు శంకరయ్య, ఉప్పరి అజయ్, బొల్లెద్దుల సురేష్ కుమార్, మద్దూరు గణపం పుల్లారెడ్డి తదితరులు పాల్గొని దివంగత ఎన్టీఆర్ విగ్రహంకు పూలు వేసి నివాళులు అర్పించారు.



# "ఘన వ్యర్థాల నిర్వహణ"పై దృష్టి సారించి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**కర్నూలు, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**



జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గారు ఈ రోజు అనగా 28-05-2024 "ఘన వ్యర్థాల నిర్వహణ"పై దృష్టి సారించి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమంను నిర్వహించాలని న్యాయ సేవ సదన్ నందు సంభందిత శాఖలతో నిర్వహించి "ఘన వ్యర్థాలు" అంటే మరియు ఘన లేదా పాక్షిక-ఘన గృహ వ్యర్థాలు, సానిటరీ వ్యర్థాలు, వాణిజ్య వ్యర్థాలు, సంస్థాగత వ్యర్థాలు, క్యాటరింగ్, మార్కెట్ వ్యర్థాలు మరియు ఇతర రహితమైనవి నివాస వ్యర్థాలు, వీధి ఊడ్చడం, ఉపరితల కాలువల నుండి తొలగించబడిన లేదా సేకరించిన ఉద్యానవన వ్యర్థాలు, వ్యవసాయం మరియు పాడి వ్యర్థాలు, శుద్ధి చేయబడిన బయో-మెడికల్ వ్యర్థాలు మినహాయించి పారిశ్రామిక వ్యర్థాలు, బయో-మెడికల్ వ్యర్థాలు మరియు ఇ-వ్యర్థాలు, బ్యాటరీ వ్యర్థాలు, రేడియో-యాక్టివ్ వ్యర్థాలు. ఈ వ్యర్థాలు దృష్టిలో ఉంచుకొని వాటిని తొలగించుట కొరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి బి.వై. ముని ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ బి.దినేష్ కుమార్, డిపిఓ. ఎస్.నూర్జహాన్, డిఆర్పి. వి.జేమ్స్ కృపావరం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**దేవనకొండ, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం దేవనకొండ మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆలూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.వీరభద్ర గౌడ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు... ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. నూటికో కోటికో ఒక్కరు... వందేళ్లు కాదు...చిరకాలం, కలకాలం మన మనస్సులో మిగిలిపోతారు. చరిత్ర వారి గురించి భావితరాలకి గర్వంగా చెబుతుంది. అలాంటి కారణ జన్ముడు ఎన్టీఆర్ తెలుగు జాతి ఘనకీర్తికి వన్నె తెచ్చిన నందమూరి తారక రామారావు రామారావు జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ... కొందరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం. భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావుని ఈ రోజు గుర్తుచేసుకుంటూ, వారు ప్రజా జీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నాము. తెలుగు వారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్పక మన్నిస్తుందని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, తెలుగు యువత నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం మొత్తం ఆయన పరిపాలనను చూసి సంక్షేమ పథకాలు అమలుచేసింది

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్







**కర్నూలు, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

సంక్షేమం అంటే స్వర్గీయ నందమూరి తారక రామారావు గుర్తొస్తారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నేతలందరూ కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పేదలకు చేరువ చేసిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దేశం మొత్తం ఆయన పరిపాలనను చూసి సంక్షేమ పథకాలు అమలుచేసిందన్నారు. ఎన్టీఆర్ తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తూ చంద్రబాబు నాయుడు ముందుకెళ్లారని తెలిపారు. ఇక గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి శూన్యమన్నారు. మళ్లీ తమ ప్రభుత్వం వచ్చి విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వబోతున్నట్లు చెప్పారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తామని భరత్ అన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు. తెలుగు ప్రజలు ఎప్పటికీ ఆయన్ను మర్చిపోరన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఎన్టీఆర్ కీ భారతరత్న ఇవ్వాలి ఘనంగా 101వ, జయంతి వేడుకలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు





**సిద్దిపేట జిల్లా, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి యుగపురుషుడు దివంగత మహానేత నందమూరి తారక రామారావు 101వ,జయంతి వేడుకలు ప్రముఖ సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ప్రయివేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారు ఎక్కడున్నా గర్వముగా చెప్పుకునే వ్యక్తి,తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలు చాటి చెప్పిన గొప్ప మహనీయులు నందమూరి తారక రామారావు వారి సేవలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం భారత అత్యుత్తన్నత పురస్కరం భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోడీ కీ రాజు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షులు గంగాధర్ రమేష్, సామజిక కార్యకర్త వేల్పుల శంకర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోహెడ గ్రామ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ నేత, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ వలి సబ్, వాసాలా వెంకటయ్య, ఎస్ రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎస్ ద్వారా పట్టుబడిన బైక్ దొంగ



**ప్యాపిలి, మే 28 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈ మధ్య కాలంలో ద్విచక్ర వాహనాల చోరీలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. ఇంటి ముందు పార్క్ చేసిన వాహనాలను కూడా దొంగలు మారు తాళాలతో దొంగిలించుకుపోతున్నారు. ద్విచక్ర వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ప్యాపిలి పట్టణంలో ఇటీవల వరుస బైక్ చోరీలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర భయందోళనలకు గురవుతున్నారు. మండల కేంద్రంతో పాటు హుస్సేనాపురం తదితర గ్రామాల్లో ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. గత నెల ఇంటి వద్ద ఉంచిన మొపెడును, పల్సర్ వాహనంను ఈ నెల ఇంటి వద్ద పార్క్ చేసిన కేటీఎం బైక్ ని దుండగులు ఎత్తుకెళ్లారు. ఇదే తరహాలో ఈ నెల 27 న ఇంటి ముందు ఉంచిన బుల్లెట్ వాహనాన్ని అపహరించారు. కానీ ఆ ద్విచక్ర వాహనానికి జిపిఎస్ ట్రాకర్ వుండటంతో వాహన యాజమాని జిపిఎస్ ట్రాకర్ ని పరిశీలించి దొంగ వెళ్లే మార్గం గుండా వెళ్లి దొంగ పెద్ద పప్పూరు అనే గ్రామం వద్ద వున్నాడని తెలుసుకొని చాక చక్యంగా దొంగని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలనీ, సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలు చేయడానికి జంకుతారని, ఒకవేళ దొంగతనాలు జరిగినా సీసీ కెమెరాల ఫుటేజీతో దొంగలను పట్టుకోవడం చాలా సులువవుతుందని మండల ప్రజలు కోరుతున్నారు.

## రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు

- **ఎన్టీర్‌కు నివాళి అర్పించిన తనయుడు బాలకృష్ణ**

**హైదరాబాద్,మే28(పీపుల్స్ మోటివేషన్):**

తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడని, ఎన్టీఆర్ పథకాలనే అందరూ అవలంబిస్తున్నారని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రంలో ఘనంగా జరుగుతున్నాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పిస్తున్నారు. నందమూరి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఘనంగా ఎన్టీఆర్‌కు అంజలి ఘటించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద తన తండ్రికి నివాళులు అర్పించిన బాలయ్య.. మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ అంటే ఒక శక్తి.. తెలుగువారి ఆరాధ్యదైవం. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా, అలాగే రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు. ఇప్పుడంతా ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలనే అవలంబిస్తున్నారు. చదువుకి ఆయన ఎంత ప్రాధాన్యత ఇచ్చారో అందరికీ తెలుసు. సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా ఉన్న సమయంలోనే రాజకీయాల్లోకి వచ్చి.. అక్కడ కూడా పెనుమార్పుని తీసుకొచ్చారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్నిచాటి చెబుతూ.. సామాన్య ప్రజలలో సైతం రాజకీయ చైతన్యం తీసుకొచ్చారు. ఎందరినో ఆయన రాజకీయాలలోకి తీసుకొచ్చారు. ముఖ్యంగా అధికారానికి దూరంగా ఉన్న బడుగు, బలహీనవర్గాలకు పదవులు ఇచ్చి.. ఎంతగానో ప్రోత్సహించారు. ఎన్నో సంస్కరణలు, మరెన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయనకే సొంతం. పార్టీ నాయకులతో కలిసి తన తండ్రికి నివాళులర్పించిన బాలకృష్ణ.. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఆ మహానుభావుడు నటకు విశ్వవిద్యాలయమని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని ఎంతోమంది అందిపుచ్చుకున్నారని వెల్లడించారు. తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. నాన్నగారి స్ఫూర్తితో మరింతగా ప్రజలకు సేవ చేస్తాం' అని నందమూరి బాలకృష్ణ చెప్పుకొచ్చారు.

## అరుదైన వ్యాధితో బాధపడుతున్న నటుడు ఫహద్ ఫాసిల్

మాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న హీరోల్లో ఒకరు మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్. ఇటీవలే ఆవేశం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. ప్రస్తుతం పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న పుష్ప ది రూల్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొత్తమంగళంలోని పీస్ వ్యాలీ పాఠశాల ప్రారంభోత్సవానికి ఫహద్ ఫాసిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరావాసం కల్పించేందుకు తన సహకారం అందించాడు. ఈ సందర్భంగా తన మెంటల్ హెల్త్ గురించి ఫహద్ ఫాసిల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తనకు 41 ఏండ్ల వయసులో ఏడీహెచ్‌డీ అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ ఉన్నట్టు నిర్ధారణ అయిందని చెప్పాడు. ఇది మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ సమస్య కారణంగా ఎక్కువగా శ్రద్ధ పెట్టలేకపోవడం, కొన్ని సందర్భాల్లో అతిగా ప్రవర్తించడం, తొందరంగా ఆవేశ పడటం లాంటివి తనలో గమనించానని చెప్పాడు. ' ఫహద్ ఫాసిల్ పాఠశాల ఆవరణలో నుంచి వెళుతున్నప్పుడు జబ్బును నయం చేయడం సులభమా అని ఆయనను అడిగాం. ఇది బాల్యంలో నిర్ధారణ అయితే అది సాధ్యమేనన్నారు. 41 ఏళ్ళ వయసులో నిర్ధారణ అయితే అది నయం అవుతుందా అని అడిగితే అప్పుడే తనకు వ్యాధి ఉన్నట్లు వైద్యపరంగా నిర్ధారణ అయిందని చెప్పాడని' స్థానిక మీడియా ఓ కథనంలో రాసుకొచ్చింది.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- **ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు**
- **బాకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తదితరుల నివాళి**

**హైదరాబాద్,మే28(పీపుల్స్ మోటివేషన్):**

దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళురల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొన్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాలను మార్చిన నేత ఎన్టీఆర్ అని కీర్తించారు. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని దుగ్గుబాటు పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని.. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళురల్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద రఘురామకృష్ణం రాజు నివాళులర్పించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ విజయం సాధించబోతోందన్నారు. ఏడు రోజుల్లో ఏపీలో టీడీపీ అధికారం చేపట్టబోతోందన్నారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి తాను ఎన్టీఆర్ అభిమానిని అని అన్నారు. 1991లో ఎన్టీఆర్‌ను కలసిన సందర్భం తన జీవితంలో మధురమైన క్షణాలు అని రఘురామ పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాదిరి మానవత్వం ఉన్న నేతలు శతాబ్దంలోనే లేరన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది అతిపెద్ద స్థాయి అని.. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవిస్తోందన్న నమ్మకం తనకుందన్నారు. అంబేద్కర్, పూలే మాదిరి.. ఎన్టీఆర్ జయంతిని కూడా రెండు రాష్ట్రాలప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని రఘురామ డిమాండ్ చేశారు. టీడీపీ నేత కంభంపాటి రామ్మోహనరావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. జూన్ 4న ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. ఏపీలో అధికారంలోకి వచ్చాక తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి గౌరవం ఉండేలా చూస్తామన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాళని కేంద్ర ప్రభుత్వానికి కంభంపాటి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ 101 జయంతి సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, ఎర్రబెల్లి దయాకర్రావు, కాట్రగడ్డ ప్రసూన, బక్కిన నరసింహులు తదితరులు నివాళురల్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన ఎర్రబెల్లి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌ను గొప్పతనాన్ని స్మరించుకున్నారు. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ తనకు దైవ సమానులు అని.. తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన నాయకుడు అని అన్నారు. తాను మెదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకినని.. 25 ఏళ్ళ వయస్సుకే తనకు ఎన్టీఆర్ వరంగల్ జిల్లా పార్టీ పదవి ఇచ్చారని అన్నారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతోనే 26 ఏళ్ళకే తాను ఎమ్మెల్యేగా పోటీ చేశానని ఎర్రబెల్లి చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ తెలుగువారికి గర్వకారణం అని.. పెన్షన్లు, కిలో రెండు రూపాయల బియ్యం పరిచయం చేశారని కీర్తించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చెప్పుకొచ్చారు.

### కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**కొండగట్టు :** కొండగట్టులో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఆంజనేయస్వామికి ప్రీతికరమైన రోజు మంగళవారం. అలాగే వేసవి సెలవు రావడంతోపాటు హనుమాన్ జయంతికి ముందే స్వామి వారి భక్తులు దీక్షలు విరమిస్తున్నారు. దీంతో కొండగట్టు ఆలయం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. ఆ క్రమంలో భక్తులతో క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయాయి. భక్తుల జై శ్రీరామ నినాదాలతో కొండగట్టు ప్రాంతం మార్మోగుతుంది.

## రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన నేత

- **నివాళి అర్పించిన దగ్గుబాటు పురంధేశ్వరి**

**హైదరాబాద్,మే28(పీపుల్స్ మోటివేషన్):**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం ఆయన కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్ తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందని అన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడని, ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనమని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళతామని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు.ఎన్టీఆర్ ఒక పేరు, ఒక వ్యక్తి కాదని.. ఆయనొక సంచలనమని కేంద్ర మాజీ మంత్రి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. చిత్రరంగంలో 320 సినిమాలకు పైగా నటించారని చెప్పారు. తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెదరని ముంద్ర వేసుకున్నారని తెలిపారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టి నిరుపేదల కోసం సంక్షేమ పథకాలు తెచ్చారని వెల్లడించారు. కాగా ఎన్టీ రామారావు జయంతిని మంగళవారం తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహిస్తున్నారు. సాధారణంగా ఏటా ఈ సమయంలో టీడీపీ మహానాడు పెద్దఎత్తున జరుగుతుంది. ముఖ్యనేతలంతా మహా నాడులో పాల్గొంటే గ్రామ, మండల స్థాయి నాయ కులు, ఎన్టీఆర్ అభిమానులు స్థానికంగా ఎక్కడికక్కడ కార్యక్రమాలను నిర్వహిస్తారు. అయితే ఈ ఏడాది సాధారణ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో ఉంది. దీంతో పార్టీ అధిష్ఠానం మహానాడును వాయిదా వేసి జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ఎక్కడికక్కడ కార్యక్రమాల నిర్వహణకు పిలుపునిచ్చింది. అయితే అలా కూడా సాఫీగా నిర్వహించేందుకు కోడ్ అడ్డంకిగా మారింది. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో అన్నిరకాల రాజకీయ నాయకుల విగ్రహాలకు యంత్రాంగం ముసుగులు వేయడంతోపాటు ఆయా ప్రాంతాల్లో సభలు, సమావేశాల నిర్వహణను రద్దు చేశారు. పోలింగ్ ముగిసినా ఇంకా లెక్కింపు పూర్తికాక కోడ్ అమలులోనే ఉంది. దీంతో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం, అక్కడ సభలు, సమావేశాలు ఇతర కార్యక్రమాల నిర్వహణకు అడ్డంకిగా మారింది. ఈ నేపథ్యంలో మండల, జిల్లా పార్టీ కార్యాలయాలలో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలను నిర్వహించాలని టీడీపీ అధిష్ఠానం సూచించింది. ఆ ప్రకారం కార్యాలయాలు ఉన్న చోట వాటిల్లోనూ, లేనిచోట పార్టీ నాయకులకు చెందిన ప్రైవేటు స్థలాల్లోనూ ఎన్టీఆర్ చిత్రపటాలు ఏర్పాటు చేసి నివాళులర్పించడంతోపాటు ఇతర కార్యక్రమాల నిర్వహణకు తెలుగు తమ్ముళ్లు సిద్ధమయ్యారు.

## రాష్ట్రంలోని మొత్తం 13 సీట్లను ఇవ్వండి

**జలంధర్,మే28(పీపుల్స్ మోటివేషన్):**

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం నాడు పంజాబ్ ప్రజలకు రాష్ట్రంలోని మొత్తం 13 సీట్లను ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. అప్పుడే రాష్ట్రం విషయాలు లోక్‌సభలో ప్రతిధ్వనిస్తాయని ఆయన మాట్లాడారు. ఇకపోతే పంజాబ్ లోని మొత్తం 13 పార్లమెంట్ స్థానాలకు జూన్ 1న ఎన్నికలు జరగనున్నాయి.లూథియానా నగరంలో పార్టీ ఆప్ అభ్యర్థి అశోక్ పరాశర్ పప్పి కోసం ప్రచారం చేస్తున్న కేజ్రీవాల్ మాట్లాడుతూ., ఏడాది క్రితం తాను, అతని పంజాబ్ కౌంటర్ భగవంత్ మాన్ అమృత్‌సర్, జలంధర్, లూథియానా, మొహాలీలోని వ్యాపారులతో అనేక సమావేశాలు నిర్వహించారని చెప్పారు. తమ పార్టీ ప్రభుత్వం ఏర్పడక ముందు పంజాబ్ లో వ్యాపార, పరిశ్రమల పరిస్థితి మరీ దారుణంగా ఉందని తెలుపుతూ., పరిశ్రమలు పంజాబ్ ను వదిలి మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ లతోపాటు చుట్టుపక్కల రాష్ట్రాలకు వెళ్తున్నాయని ఆయన అన్నారు.గత రెండేళ్లలో., పరిశ్రమలు పంజాబ్‌ను విడిచిపెట్టే ధోరణి ఆగిపోయిందని., పంజాబ్‌కు కొత్త పరిశ్రమలు వస్తున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. మన ప్రభుత్వ హయాంలో పంజాబ్ కు రూ.56,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. విదేశీ కంపెనీలు కూడా ఇప్పుడు ఇక్కడ పరిశ్రమల కోసం భూములు కొనుగోలు చేస్తున్నాయి.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

బుధవారం । మే । 29 । 2024

జనరల్ న్యూస్

07

# సన్నబియ్యం టెండర్ల రద్దు

- విపక్షాల పోరుతోనే రద్దు నిర్ణయం
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,మే28(పీపుల్స్ మోటివేషన్) :

సన్నబియ్యం టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. సన్న బియ్యం టెండర్లను రద్దు చేసినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తమ వద్ద ఉన్న సన్నధాన్యంతో బియ్యం సరఫరా చేస్తామని పేర్కొన్నారు. దీంతో భారీ కుంభకోణానికి అడ్డుకట్ట పడిందని, ప్రభుత్వానికి భారీ మొత్తంలో నష్టం తప్పినట్టయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కావాలనే టెండర్లలో ఎక్కువ ధరలు కోట్ చేశారని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. టెండర్లు కావాలనే వేశారని, ఆరోపణలు రావడంతో రద్దుచేశారని అన్నారు. ఇటీవల గురుకులాలతోపాటు మధ్యాహ్న భోజనం పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థ టెండర్లు పిలిచింది. టెండర్లలో నాలుగు సంస్థలు పాల్గొని బిడ్ దాఖలు చేశాయి. ఆయా కంపెనీలు రింగ్ అయినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నాలుగు సంస్థలు కూడా దాదాపు ఒకే ధరను కోట్ చేయడం గమనార్హం. ఒక్కో సంస్థ కేవలం 10 పైసల తేడాతో బిడ్ దాఖలు చేసినట్టు తెలిసింది. సగటున కేజీకి రూ.57 చొప్పున ధర కోట్ చేశాయి. టెండర్లను బహిర్గతం చేసిన తర్వాత ధరపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బహిరంగ మార్కెట్‌లోనే రూ.42-45 మధ్య కేజీ సన్న బియ్యం లభించే పరిస్థితి ఉంటే, రూ.57కు కొనుగోలు చేయాలన్న పౌరసరఫరాల శాఖ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. టెండర్ల మాటున రూ.330 కోట్ల కుంభకోణం జరుగుతున్నదంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆరోపించారు. ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు వెల్లువెత్తడం, ప్రజల్లోనూ దీనిపై తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కూడా సీరియస్ అయినట్టు తెలిసింది. వెంటనే సన్నబియ్యం కొనుగోలు టెండర్లను రద్దు చేయాలని అదేశించినట్టు సమాచారం. దీంతో అధికారులు టెండర్లను రద్దు చేశారు. అందుబాటులో ఉన్న ధాన్యం అమ్మేసి, బియ్యం కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలు వినిపించాయి. దీంతోపాటు ధాన్యం టెండర్లలో పాల్గొని టెండర్ దక్కించుకున్న సంస్థలే బియ్యం టెండర్లలో పాల్గొనడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.

## పాట్నా కాలేజీలో దారుణం

పాత కక్షలతో విద్యార్థి హత్య

పాట్నా,మే28(పీపుల్స్ మోటివేషన్):

పాట్నా కాలేజీలో దారుణం జరిగింది. బీఎన్ కాలేజీలో ఒకేషనల్ కోర్సులో ఇంగ్లీస్ చదువుతున్న థర్డ్ ఇయర్ విద్యార్థి హర్ష్ రాజ్(22)ను ముసుగులు ధరించిన 10-15 మంది దుండగులు కర్రలతో కొట్టి హతమార్చారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి ప్రధాని నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. గతేడాది దాండియా సందర్భంగా జరిగిన గొడవకు చెందిన పాత కక్షతో యువకుడి జీవితాన్ని అగంతకులు బలి తీసుకున్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. సోమవారం పరీక్ష రాయడానికి సుల్తాన్‌గంజ్ లా కాలేజీకి రాగా.. అక్కడ ముసుగులు ధరించిన దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కర్రలతో తీవ్రంగా గాయపరిచారు. సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటనాస్థలికి చేరుకుని హుటాహుటినా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ హర్ష్ రాజ్ ప్రాణాలు వదిలాడు.గతేడాది దసరా సందర్భంగా జరిగిన దాండియా కార్యక్రమంలో జరిగిన గొడవతో ఈ దాడి జరిగిందని పోలీసులు తెలిపారు. రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగిందని.. ఆ సమయంలో ఉద్రిక్తత చోటుచేసుకుందన్నారు. ఆ నాటి ఘర్షణే ఈ హత్యకు దారితీసిందని పేర్కొన్నారు. 302 సెక్షన్ (హత్య) కింద కేసు నమోదు చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఈ కేసును విచారించేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ని ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. ఇక ప్రధాన నిందితుడు చందన్ యాదవ్ నేరాన్ని అంగీకరించాడని తెలిపారు. మిగతా నిందితుల్ని పట్టుకునేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ దాడికి జరిగిన ప్రదేశంలోని సీసీ కెమెరాలలోని ఫుటేజీని పోలీసులు సేకరిస్తున్నారు. బాధితుడ్ని దుండగులు కర్రలతో కొట్టినట్లుగా వీడియోలో కనిపించింది. విజువల్స్‌లో ఉన్న మిగతా నిందితుల్ని కూడా పట్టుకుంటామని వెల్లడించారు. విద్యార్థి హత్య బాధాకరమని బీహార్ మంత్రి అశోక్ చౌదరి తెలిపారు. దోషుల్ని కఠినంగా శిక్షిస్తామని ప్రకటించారు.ఈ ఘటనపై నితీష్ కుమార్ నేతృత్వంలోని బీజేపీ-జేడీయూ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇది చాలా దురదృష్టకరమని.. ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి శాంతిభద్రతలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని ధ్వజమెత్తాయి. పరిపాలన చేతగావడం లేదని%ా% దోషులను త్వరగా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్ డిమాండ్ చేశారు.

## మండి బిర్యానీ తిని కుటుంబమంతా ఆస్పత్రి పాలు

షాద్‌నగర్‌లో ఫ్యామిలీ రెస్టారెంట్ ఘటన

షాద్‌నగర్,మే28(పీపుల్స్ మోటివేషన్):

ఫంక్షన్, ఈవెంట్ ఏదైనా సరే.. బిర్యానీ చాలా కామన్ అయిపోయింది. పుట్టినరోజు, పెళ్లిరోజులకే కాదు.. ప్రమోషన్ వచ్చినా బిర్యానీనే.. క్రికెట్ లో ఫేవరెట్ టీమ్ గెలిచినా బిర్యానీనే. పరీక్షలు పాసైతే బిర్యానీ.. ఫెయిలైనా ఆ బాధలోనూ బిర్యానీనే తింటున్నారు. ప్రతిదానికి బిర్యానీనే తింటుండటానికి తోడు.. కుప్పలు తెప్పలుగా బిర్యానీ సెంటర్లు వెలిశాయి. నాణ్యత లేని ఆహారం, వ్యాపారంలో లాభమే ప్రధాన ధ్యేయంగా.. నిల్వ ఉంచిన, కుళ్లిన ఆహారాలను పెడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఒక కుటుంబం మండి బిర్యానీ తిని అనారోగ్యం పాలైంది. పెళ్లిరోజును సెలబ్రేట్ చేసుకునేందుకు ఓ వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఒక ఫ్యామిలీ రెస్టారెంట్ కు వెళ్లాడు. అక్కడ అందరూ మండి బిర్యానీ ఆర్డర్ చేసి తిన్నారు. అంతా బానే ఉంది. కానీ కొద్దిసేపటికే వారందరికీ వాంతులు, విరోచనాలు మొదలయ్యాయి. ఎలాగొలా ఆస్పత్రిలో చేరారు. అప్పరెడ్డిగూడా గ్రామం కావాలి నరేందర్ కుటుంబానికి ఎదురైన పరిస్థితి ఇది. మే 22న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బుధవారం రాత్రి 9 గంటలకు నరేందర్ తన ఫ్యామితో కలిసి షాద్ నగర్ లో ఉన్న సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్ కు వెళ్లి.. ఎంచక్కా మండి బిర్యానీ తిన్నారు. అక్కడి నుంచి ఇంటికి వెళ్తుండగా.. వరుసగా ఒక్కొక్కరికి వాంతులు, విరేచనాలు మొదలయ్యాయి. వెంటనే శంషాబాద్ లో ఉన్న ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. నరేందర్ కు రక్తపు వాంతులు, విరేచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స తీసుకుంటున్నాడు. నరేందర్ సహా 8 మంది.. భార్య మంగమ్మ, దీక్షిత, తన్విక, అనిరూద్, అభిలాష్, జోష్ణ, సాయి, శ్రీకర్ లు అస్వస్థతకు గురయ్యారు. వారందరికీ చికిత్స చేసిన వైద్యులు ఫుడ్ పాయిజన్ అయినట్లు తెలిపారు. నాణ్యత లేని ఆహారం తిన్నందునే అస్వస్థతకు గురైనట్లు నిర్ధారించారు. బయట రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో ఆహారం తినే ముందు ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. చవక ధరకే వస్తుంది కదా అని ఎక్కడపడితే అక్కడ ఆహారం తింటే.. ఇలా ఆస్పత్రి పాలై లక్షలకు లక్షల రూపాయలు బిల్లులు కట్టాల్సిన పరిస్థితి వస్తుంది.

## పల్నాడులో హిమోగ్లోబిన్ డి పంజాబ్ వ్యాధి గుర్తింపు..

- జిజిహెచ్ పరీక్షల్లో బయటపడిన అరుదైన వ్యాధి

పల్నాడు,మే28(పీపుల్స్ మోటివేషన్):

పల్నాడు జిల్లాలో అరుదైన వ్యాధి బయటపడింది. సాధారణ రక్త హీనతగా భావించిన వైద్యులకు పరీక్షల అనంతరం అత్యంత్య అరుదైన వ్యాధి బయట పడటంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. పంజాబ్ లో మాత్రమే కనిపించే ఈ రక్తహీనత పల్నాడులో బయటపడింది. దీంతో చిన్నారులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించాలని వైద్యులు సూచిస్తున్నారు. పల్నాడు జిల్లా వెల్దుర్థి మండలం ఉప్పలపాడు శివారు శ్రీరాంపురం తండాలోని ఇద్దరూ చిన్నారులు రక్తహీనత (ఎనిమీయా)తో బాధపడుతున్నారు. సాధారణంగా ఈ వ్యాధితో బాధపడేవారికి రక్త పరీక్షలు చేసి అవసరమైన మందులను వైద్యులు సూచిస్తారు. అయితే శ్రీరాంపురం తండాలోని పిల్లలిద్దరిలో అరుదైన లక్షణాలు కనిపించాయి. దీంతో అనుమానం వచ్చిన ఫెథాలజీ విభాగం వైద్యులు అధునాతన వైద్య పరీక్షలు చేశారు. ఈ పరీక్షల్లో హీమోగ్లోబిన్ డి పంజాబ్ రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. సాధారణంగా ఈ వ్యాధి పంజాబ్ పరిసర ప్రాంతాల్లో మాత్రమే కనిపిస్తుంటుందని జిజిహెచ్ సూపరింటిండెంట్ కిరణ్ చెప్పారు. పల్నాడు జిల్లా రోగుల్లో హీమోగ్లోబిన్ డి తో పాటు సికిల్ హీమోగ్లోబిన్ కూడా కనిపించిందని ఈ రెండు వేరియంట్లు ఒకేసారి కనిపించడం అరుదుగా జరగుతుందన్నారు. వీటికి జిజిహెచ్ లో చికిత్స విధానం కూడా అందుబాటులో లేదన్నారు. బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్, స్టెమ్ సెల్ థెరపీ వంటి విధానాలతోనే చికిత్స చేయవచ్చారు. అత్యంత అరుదుగా కనిపించే వ్యాధి పల్నాడు ప్రాంతంలో బయటపడిందని అక్కడ ఉన్న చిన్నారులకీ వైద్య పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని పెథాలజీ వైద్యురాలు అపర్ణ తెలిపారు. రక్తహీనత ఉన్న రోగుల్లో హీమోగ్లోబిన్ ఐదు శాతం కంటే తగ్గిపోయి వివిధ సమస్యలు ఎదుర్కొంటారన్నారు.

## కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రక్షించండి

- రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలి
- మానవ అక్రమ రవాణాపై దృష్టి సారించాలి
- సీఎస్ జవహర్ రెడ్డికి చంద్రబాబు లేఖ

అమరావతి,మే28(పీపుల్స్ మోటివేషన్):

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన వందలాది మంది యువకులు కాంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని లేఖలో ప్రస్తావించారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నకిలీ ఏజన్సీలు యువతను మోసం చేశాయని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారం ఎన్ఐఏ విచాణలో బయటపడిందని..బాధిత యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని రాసుకొచ్చారు. కాంబోడియా, లావోస్, ఇతర ప్రాంతాల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ బాధిత యువత గమ్యస్థానాలకు చేరుకుంటోందని.. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని కోరారు.కాగా.. కంబోడియాలో చిక్కుకున్న విశాఖ వాసులకు విముక్తి కల్పించేందుకు చేపట్టిన ఆపరేషన్ కంబోడియా కొనసాగుతోంది. మొదటి రోజు 25 మందికి విశాఖ పోలీసులు విముక్తి కలిగించారు. కంబోడియాలో విశాఖకు చెందిన మొత్తం 58 మంది యువకులు చిక్కుకున్నారు. దశలవారీగా మిగతా వారిని స్వదేశానికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని విశాఖ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ వెల్లడించారు. ఏడాదిలో ఒక్క విశాఖపట్నం నుంచే సుమారు రూ.120 కోట్ల దోపిడి జరిగింది.. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 150 మంది వరకు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆపరేషన్ కంబోడియా కోసం 20 మంది పోలీసులతో సిట్ ఏర్పాటు చేశారు. హ్యూమన్ ట్రాఫికింగ్ మూలాలను స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం బృందాలు వెలికి తీస్తున్నాయి. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీంకు జాయింట్ సీపీ ఫకిరప్ప నాయకత్వం వహిస్తున్నారు. విదేశాల్లో ఉద్యోగాలకు పంపించే 70 ఏజెన్సీలపై విశాఖ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

- మూడ్రోజుల వేడడుకలకు కెసిఆర్ ఆదేశాలు

హైదరాబాద్,మే28(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాలతో మూడురోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకో నున్నారు. దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూన్ 1న వనివారం గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పిస్తారు. జూన్ 2 ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకల సభను పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలు, అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేస్తారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎగరవేస్తారు. ఆయా జిల్లాల్లోని దవాఖానలు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎక్కడిక్కడ పాల్గొనాలని సూచించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

- దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెల్లడి

ఖమ్మం,మే28(పీపుల్స్ మోటివేషన్):

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గ్రాడ్యుయేట్స్ తిరస్కరించారని వెల్లడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలువబోతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ నాయకులతో కలిసి ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. రాకేశ్ రెడ్డికి మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోసకారి అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ పట్ల బాధ్యత, అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. తెలంగాణ చిహ్నం మారిస్తే ప్రజల బతుకులు మారవని ఆగ్రహం వ్యక్తంచేశారు. గొలుసుకట్టు చెరువులకు రూపకల్పన చేసిందే కాకతీయ రాజులన్నారు. తెలంగాణ అభివృద్ధికి గోల్కొండ నవాబులు చేసిన కృషిని మరువొద్దని సూచించారు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే దమ్ము ఎవరికీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు కేసీఆర్ పేరు నిలిచి ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందే కేసీఆరేనని చెప్పారు.

## పత్తి విత్తనాల కోసం రైతుల ఆందోళన

- పోలీసుల ఆశ్వర్యంలో పంపిణీ

ఆదిలాబాద్,మే28(పీపుల్స్ మోటివేషన్):

విత్తనాల కోసం రైతన్నలు అష్టకష్టాలు పడుతున్నారు. ఉదయం నుంచే ఫర్టిలైజర్ షాపుల మందు క్యలైన్లలో వేచిఉంటున్నారు. అయినా విత్తనాలు దొరక్కపోవడంతో ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. డిమాండ్ మేర విత్తనాలు సరఫరా చేయడం లేదని, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అదిలాబాద్ జిల్లాలో పత్తి విత్తనాల కొరత రైతులును వేధిస్తుంది. రాశి-2 పత్తి విత్తనాల కోసం రైతులు వారం రోజులుగా పడి గాపులు కాస్తున్నారు. మంగళవారం విత్తనాలు రావడంతో రైతులు విత్తన దుకాణాల వద్ద బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి ఆదిలాబాద్‌లోని దుకాణాల ముందు క్యూ కట్టారు. రైతులు విత్తనాల కోసం అధిక సంఖ్యలో తరలి రావడంతో పోలీసులు పంపిణీ కేంద్రాలకు చేరుకొని విత్తనాల పంపిణీ పరిశీలిస్తున్నారు. పోలీసు బందోబస్తు మధ్య వ్యాపారులు రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే ఇస్తున్నారు. తమకు అవసరమైన విత్తనాలు సరఫరా చేయడం లేదని కేవలం రెండు బ్యాగులు మాత్రమే ఇస్తున్నారు అంట రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావడంతో గందరగోళం ఏర్పడింది. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. అన్నదాతలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. కాగా, జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. మెట్‌పల్లి వ్యవసాయ కార్యాలయం వద్ద జీలుగు, జనుము విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. మూడు కేంద్రాల్లో రైతులకు వెయ్యి బస్తాల విత్తనాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. మరో 2500 బస్తాల విత్తనాలు అవసరం ఉంటుందని తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# చిరంజీవికి అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసా





దేశంలో రెండు అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌ను అందకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో చిరు చేరారు. దీంతో ఆయనకు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇంతకుముందు.. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ వంటి స్టార్‌లకు గో÷–డలెన వీసాలను ఇచ్చారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది రూపొందుతోంది. రూ.200 కోట్లతో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్లు టాక్. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌లను తీసుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషాచావ్లా, మీనాక్షి చౌదరి కూడా ఉన్నట్లు టాక్. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.





# గుణశేఖర్ కొత్త సినిమా యుఫోరియా !

గత సంవత్సరం 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమా తీసిన గుణశేఖర్ ఆ తరువాత మళ్ళీ ఇప్పుడు ఇంకొక సినిమా అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా పేరు 'యుఫోరియా' అని పెట్టారు, చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం అవుతుంది అని కూడా ప్రకటించారు. అయితే ఈ సినిమా గురించిన ఇంకెటువంటి వివరాలు చెప్పలేదు. దర్శకుడు గుణశేఖర్ అంటే మామూలుగా వైవిధ్యమైన సినిమాలు తీస్తారు అని ప్రతీతి. 2015లో 'రుద్రమదేవి' అనే ఒక చారిత్రాత్మక సినిమా తీసిన గుణశేఖర్ చాలా కాలంపాటు ఎటువంటి సినిమాలు చెయ్యలేదు. సుమారు ఎనిమిదేళ్ల తరువాత 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమాతో గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సమంత ఇందులో ప్రధాన పాత్ర అయిన శకుంతలగా కనిపించగా, దేవ్ మోహన్ అనే మలయాళం నటుడు దుష్యంతుడుగా వేశారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరించారు, ఈ సినిమా ఫ్లాప్ తో చాలా నష్టపోయారు అని కూడా అంటారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలైంది. ఎంతటి పరాజయం అంటే, ఉదయం ఆట పడ్డాక, చాలా చోట్ల సాయంత్రానికి ఈ సినిమా చాలా సినిమా హాల్స్ లో తీసేసారు. అంతటి ఘోరంగా విఫలం అయింది ఈ సినిమా. ఇప్పుడు మళ్ళీ గుణశేఖర్ తన గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్ పై నీలిమ గుణ నిర్మాతగా ఈ 'యుఫోరియా' అనే సినిమా ప్రకటించారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి అని ఆ ప్రకటనలో చెప్పారు. సినిమాలో నటించబోయే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# బచ్చలమల్లిగా అల్లరి నరేశ్



'ఆ ఒక్కటీ అడక్కు' తర్వాత హీరో అల్లరి నరేష్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టారు. అల్లరి నరేష్ అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో.. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో ఈ ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్నారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌లో రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హై-వోల్టేజ్ ÷ట్ సీక్వెన్స్ అన్నట్లుగా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే.. 'బచ్చల మల్లి' సినిమా ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అనేది అర్థమవుతోంది. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. 'సీతా రామం' ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా.. 'మానాడు, రంగం, మట్టి కుస్తీ' చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. ప్రస్తుతం ఈ సినిమా ఆర్‌ఎఫ్‌సిలో వేసిన సెట్‌లో హీరో ఎమోషనల్ జర్నీ 1990 బ్యాక్ డ్రాప్ తాలుకూ సన్నివేశాలను చిత్రీకరణ జరుపుకుంటోంది. ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నట్లుగా మేకర్స్ తెలియజేశారు.

# కృతిశెట్టితో కలసి..మనమే అంటున్న శర్వానంద్




టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న తాజా చిత్రం మనమే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ÷ూరజీసలిజీ35గా తెరకెక్కుతోంది. కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి వెడ్డింగ్ సాంగ్ తప్పా తప్పా అప్‌డేట్ అందించారు మేకర్స్. హీరోహీరోయిన్లపై వచ్చే ఈ సాంగ్‌ను మే 30న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. నిరీక్షణ దాదాపు ముగిసింది. ఈ సీజన్ బి÷–గగెస్ట్ ఎంటర్‌టైనర్ మనమే జూన్ 7న విడుదల కానుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. మేకర్స్ లాంఛ్ చేసిన చినీసటె క్షౌ ఓజీనిజీప।÷ూ వీడియో సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహబ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు ÷ూరజీసలిజీ 36, ÷ూరజీసలిజీ 37 సినిమాలు కూడా చేస్తున్నాడు. ÷ూరజీసలిజీ 36కు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా నాయర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుందని చెప్పారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com